promugation :(n.) ప్రకటన
prone :(a.) ఇష్టముగల
pronoun :(n.) సర్వనామము
pronounce :(v.t) ఉచ్చరించు
pronunciation :(n.) ఉచ్చారణ
proof :(n.) నిదర్శనము; రుజువు
propaganda :(n.) ప్రచారము
propagate :(v.t.) వ్యాపింపజేయు

propel ·(v.t.)ముందుకికి త్రోయు
propensity :(n)ఇష్టము
proper ·(a)తగిన
properly :(adv)తగినట్లు
property .(n.)గుణము; ఆస్తి
prophecy ·(n.)జోస్యము
prophet :(n.)దేవదూత
propitious ·(a.)కృపగల
proportion ·(n)వంతు; సంబంధ పామ్యము
proposal :(n.)యోచన
propose ·(v.t.)ఉపపాదించు
proposition :(n)ప్రతిపాదన
proprietor :(n.)యజమానుడు
propriety :(n.)మర్యాద
propulsion ·(n.)ముందుకు త్రోయుట
prorogue (v.t.)నిలుపు
prosaic :(a.)రసహీనమైన
proscribe ·(v.t.)నిషేధించు; బహిష్కరించు
prosecution :(n.)నేరము మోపుట
prosody :(n)ఛందశ్శాస్త్రము
prospect .(n)ఆశ; నమ్మకము
prospective :(a.)ఎదురు చూడదగిన
prospectus :(n)ముఖ్య వివరములు గల ప్రకటన
prosper :(v.i.)వర్ధిల్లు
prosperity :(n)అభ్యుదయము
prosperous :(a.)వృద్ధిపొందుచున్న
prostration :(n.)సాష్టాంగ ప్రణామము
protect :(v.t.)రక్షించు
protection (n)రక్షణ
protective ·(a)రక్షించెడు
protector :(n.)రక్షకుడు
protege .(n.)ఆశ్రితుడు
proteins ·(n.)మాంసకృత్తులు
protest :(v.t. & v i.)ఆక్షేపించు
prototype :(n)మాదిరి
protractor :(n.)కోణమానిని
protrude .(v t.)ముందుకు వచ్చు
protuberance ·(n)ఉబుకు; వాపు
proud .(a)గర్వము గల
proudly :(adv.)గర్వముగా
prove .(v.t.)రుజువు చేయు
proverb (n.)సామెత
proverbial :(a.)పేరుపడిన
provide ·(v t)అమర్చు
provided :(conj.)షరతు పైని
providence .(n.)దేవుడు
providential .(a)దైవకృతమైన
province .(n)రాష్ట్రము
provision ·(n)నిబంధన; ఏర్పాటు
provisional :(a.)తాత్కాలికమైన
provocative :(a.)కోపము పుట్టించు
provoke .(v.t.)ప్రేరేపించు
prowess :(n.)శౌర్యము
proximity :(n.)సామీప్యము
proxy ·(n)బదులు; ప్రతినిధి
prudence :(n)వివేకము; మితవ్యయము
prudent .(a.)వివేకము గల
prune ;(v.t.)చక్కబెట్టు
psalm ·(n.)కీర్తన
pseudonym :(n.)మారుపేరు
psychology :(n.)మనస్తత్వశాస్త్రము

puberty (n.)యౌవనదశ
public :(a.)బహిరంగమైన
publication :(n.)ప్రచురణ
public house .(n.)సత్రము
publicity :(n.)వెల్లడిచేయుట
publish :(v.t.)ప్రచురించు
publisher :(n.)ప్రచురణ కర్త
puerile :(a.)పసితనపు
puff :(n.)ఊదుట
pugnacious :(a.)కలహప్రియుడైన
pugnacity :(n.)కలహేచ్ఛ
puke (v.t. & v.i.)వాంతి చేయు
pull :(v.t. & v.i.)ఈడ్చు, లాగు
pulley :(n.)కప్పి
pulp :(n.)గిజురు; గుజ్జు
pulsate .(v.i.)కొట్టుకొను
pulse :(n.)నాడి; కాయ ధాన్యము
pulverise :(v.t.)పొడిచేయు
pump .(n.)ద్రవములను తోడెడు యంత్రము
pumpkin :(n.)గుమ్మడికాయ
pun :(n.)శ్లేష
punch :(n.)హాస్యగాడు
punctual .(a.)నియమిత సమయము తప్పని
punctuality :(n.)సరిగా నియమిత కాలమందు చేయుట
punctuate :(v.t.)విరామ చిహ్నముల నుంచు
puncture .(n.)రంధ్రము
pungent :(a.)తీక్ష్ణమైన
punish :(v.t.)శిక్షించు
punishable :(a.)శిక్షార్హమైన
punishment :(n.)శిక్ష
punitive :(a.)శిక్ష సం.
puny :(a.)చిన్న
pup :(n.)కుక్క పిల్ల
pupa .(n.)కోశము
pupil (n.)కంటిపాప; విద్యార్థి
puppet :(n.)కీలుబొమ్మ
puppy :(n.)కుక్కపిల్ల
purchase .(v.t.)కొను
purchaser :(n.)కొనువాడు
pure :(a.)శుద్ధమైన
purgative :(n.)భేదిమందు
purge :(v.t.)పరిశుద్ధము చేయు
purify .(v.t.)పరిశుద్ధము చేయు
purity .(n.)నిర్మలత్వము
purport :(n.)భావము
purpose :(n.)ఉద్దేశ్యము
purposely :(adv.)కావలెనని
purse :(n.)డబ్బు సంచి
pursue :(v.t.)వెంబడించు
pursuit .(n.)వెంబడించుట
purulent :(a.)చీముపట్టిన
purvey .(v.i.)సామగ్రి ఇచ్చు
purview :(n.)అవకాశము
pus :(n.)చీము
push .(v.t.)త్రోయు
pushing .(a.)చొరవగల
pusillanimous :(a.)పిఱికియైన
pustule :(n.)పొక్కు
put :(v.t.)ఉంచు
putrefy .(v.i.)కుళ్లిపోవు
putrid .(a.)కుళ్లిన

puzzle .(v.t)సంభ్రమ పఱచు
(n.)చిక్కు ప్రశ్న; కలవరము
pygmy :(n)పొట్టివాడు
pyramid :(n.)పిరమిడ్
pyre :(n.)చితి
pyretic .(a.)జ్వర సం.
python :(n)కొండచిలువ

Q

quack :(n.)బాతు అఱపు; బూటకపు వైద్యుడు
quadrangle :(n.)అంగణము
quadrilateral :(n.)చతుర్భుజము
quadruped :(n)నాలుగు కాళ్ల జంతువు
quadruple :(a & n.)నాలుగు రెట్లు
quagmire :(n.)చిత్తడినేల
quail :(v i.)భయపడు
quaint :(a.)వింతయైన
qualification :(n.)అర్హత
qualify :(v.t. & v i.)అర్హత పొందు
quality .(n.)గుణము
qualm :(n.)బాధ
quandary :(n.)సందిగ్ధము
quantity :(n.)పరిమాణము
quantum .(n.)మొత్తము
quarrel :(n)కలహము (v.i.)కలహించు
quarrelsome :(a.)కలహస్వభావము గల
quarry .(n.)ఱాళ్లగని
quarter :(n)నాలుగవ వంతు
quarterly .(a.)మూడు మాసములకొకసారియైన
quash :(v.i.)రద్దు చేయు
quay :(n.)రేవు
queen :రాణి
queer :(a.)విపరీతమైన
quell :(v i)అణచు
quench :(v.i.)తీర్చు
query :(n.)ప్రశ్న
quest (n.)అన్వేషణము
question :(n)ప్రశ్న
questionable :(a.)వివాదాస్పదమైన
queue :(n.)క్యూ, వరుస
questionnaire .(n.)ప్రశ్నావళి
quibble :(n)శ్లేష
quick :(a.)వేగమైన
quicklime :(n.)కాల్చి చల్లార్చని సున్నప
quicksilver :(n.)పాదరసము
quick-witted :(a.)బుద్ధి సూక్ష్మత గల
quiet :(a.)ప్రశాంతమైన
quietus :(n)విడుదల
quill :(n.)ఈక
quilt .(n.)పరుపు
quinine :(n.)క్వయినా మందు
quintal :(n.)నూఱుకిలోలు
quintissence :(n.)సారము
quire :(n.)దస్తా
quit :(v.i.)విడిచిపెట్టు
quite :(adv.)పూర్తిగా
quiver :(n.)అమ్ములపొది:(v.i.)వణక
quittance :(n.)చెల్లు
quixotic :(a.)విచిత్రమైన ప్రవర్తన
quiz :(n.)విడి కథ; సమస్య
quota :(n.)భాగము
quotable :(a)తెలుపదగిన
quotation :(n.)ఉదాహరణము
quote (v.i.)దృష్టాంతముగా చెప్పు

quotient .(n.)భాగహారలబ్ధము

R

rabbit (n.)సీమకుందేలు
rabid :(a.)పిచ్చి పట్టిన
rabies :(n.)పిచ్చి కుక్క కాటు వలన కలిగెడు రోగము
race ·(n.)జాతి; పరుగెత్తు పందెము
racial :(a.)జాతి సం.
rack :(v.t)హింసించు
racket :(n.)అల్లరి
racy :(a)రుచి గల
radiance .(n.)ప్రకాశము
radiant .(a.)ప్రకాశవంతమైన
radiate .(v i)ప్రసరించు
radiation :(n.)ఉష్ణ వికిరణము
radical :(a)మూలము వఱకు పోయెడు
radicate ·(v.t.)స్థిరముగునట్లు చేయు
radicle :(n.)ప్రథమ మూలము
radish :(n.)ముల్లంగి గడ్డ
radius (n.)వ్యాసార్ధము
raft .(n.)తెప్ప
rafter .(n.)ఇంటివాసము
rag .(n.)చింపిగుడ్డ
rage :(n.)కోపావేశము
ragged .(a.)చినిగిన
raid :(v.t)దండెత్తు
rail ·(n.)కమ్మి (v i)దూషించు
railing ·(n.)కంచె
raillery :(n.)పరిహాసము
raiment :(n.)దుస్తులు
rain .(n.)వాన
rainbow :(n.)ఇంద్రధనుస్సు
rainfall ·(n.)వర్షపాతము
rain-gauge :(n.)వర్షమాపి
rainy :(a.)వానగల
raise :(v.t.)ఎత్తు, పెంచు, సేకరించు
rake (n)పండ్లకోల
rally ·(n.)సమ్మేళనము
ram ·(n.)గొఱ్ఱెపోతు
ramble .(v.i.)తిరుగు
rambler ·(n.)సంచారి
ramify (v.t.)విభజించు
rammer :(n.)దిమ్మెన
rampant :(a)ప్రబలముగానున్న
rancour :(n.)పగ; ద్వేషము
random :(a)గ్రుడ్డివేటుగా
range :(n.)వరుస
rank ·(n.)శ్రేణి; స్థానము
ransack :(v.t)పూర్తిగా దోచుకొను
ransom .(v.t)సొమ్మిచ్చి విడిపించు
rap .(v.t.)తట్టు
rapacious .(a.)అత్యాశగల
rape ·(v.t.)మానభంగము చేయు
rapid ·(a.)వేగమైన
rapine :(n.)కొల్ల
rapt :(a.)పరవశమైన
rapture :(n.)పారవశ్యము
rare :(a.)అరుదైన
rarely :(adv.)అరుదుగా
rascal :(n.)దుష్టుడు
rash :(a.)యోచనలేని
rat ·(n.)ఎలుక
ratable :(a.)వెలకట్టదగిన
rate :(n.)ధర, వెల; పన్ను

ratepayer :(n.)స్థానికమైన పన్ను చెల్లించువాడు
rather .(adv.)కొంచెము
ratify :(v.t.)ఆమోదించు
ratio .(n.)నిష్పత్తి
ration (n.)దినబత్తెము
rational :(a.)వివేకము గల
rationale (n.)కారణములు
rationalist (n.)హేతువాది
rattan :(n.)పేము
rattle :(n.)గలగలధ్వని
raucous :(a.)గద్గదమైన
ravage :(n.)ధ్వంసము
rave :(v.i.)పలవరించు
ravel (v.t.)చిక్కు తీయు
raven .(n.)మాలకాకి
ravine (n.)కనుమ
ravish :(v.t.)చెఱచు
ravishing :(a.)మనోహరమైన
raw :(a.)పచ్చి; ముడి; అనుభవము లేని
ray :(n.)కిరణము
raze :(v.t.)నాశనము చేయు
razor .(n.)మంగలి కత్తి
reach .(v.t.)చేరు(n.)అందుబాటు
react .(v.t.)తిరిగి చేయు
reaction :(n.)ప్రతిచర్య
reactionary :(a.)వెనుకకు పోవునట్టి
read :(v.t. & v.i.)చదువు
reader (n.)పాఠకుడు; వాచకము
readily .(adv.)వెంటనే
reading :(n.)చదువుట
ready :(a.)సిద్ధముగానున్న
ready-made .(a.)చేయబడి తయారుగానున్న
real :(a.)నిజమైన
realise .(v.t.)గ్రహించు
reality :(n.)నిజస్థితి
realm :(n.)రాజ్యము; ప్రదేశము
really (adv.)నిజముగా
ream :(n.)ఇరువది దస్తాలు
reap .(v.t.)ఫలము పొందు; పంట కోయు
reaping :(n.)పంటకోత
rear (a.)వెనుకటి(v.t.)పెంచు
reason :(n.)కారణము
reasonable :(a.)న్యాయమైన
reassert .(v.t.)తిరిగి చెప్పు
rebate :(n.)తగ్గింపు
rebel :(v.i.)తిరుగబడు
rebellion (n.)తిరుగుబాటు
reborn :(a.)తిరిగి పుట్టిన
rebound :(v.i.)ఎగయు
rebuff :(n.)గద్దింపు
rebuke .(n.)తిట్టు; ఖండనము
rebut :(v.t.)ఎదురువాదము చెప్పు
recall :(v.t.)జ్ఞాపకమునకు తెచ్చుకొను
recapitulation :(n.)చెప్పిన విషయమునకు సంగ్రహము
receipt :(n.)రసీదు
receive :(v.t.)పుచ్చుకొను
recent :(a.)ఇటీవలి
recently :(adv.)ఇటీవల
receptacle :(n.)ఆధారము
reception .(n.)స్వాగతోత్సవము
recess :(n.)విరామకాలము

recession :(n.)వ్యాపారమాంద్యము
recipient :(n.)గ్రహీత
reciprocal :(n.)విలోమరాశి(a.)అన్యోన్యమైన
reciprocrate :(v.t.)పరస్పరము ఇచ్చి పుచ్చుకొను
recital :(n.)అప్పగింత
recitation :(n.)అప్పగింత
recite :(v.t.)అప్పగించు
reckon :(v.t.)లెక్కపెట్టు
reclaim :(v.t.)చక్కదిద్దు
recline :(v.i.)ఆనుకొను
recluse :(a.)ఏకాంతముగానున్న
recognise :(v.t.)గుర్తించు
recognition :(n.)గుర్తింపు
recoil :(v.i.)వెనుకకుపోవు
recollect :(v.i.)జ్ఞప్తికి తెచ్చుకొను
recollection :(n.)జ్ఞాపకశక్తి
recommend :(v.t.)సిఫారసు చేయు
recommendation :(n.)సిఫారసు
reconcile:(v.t.)సమాధానపడు
reconciliation (n.)రాజీ
reconsider :(v.t.)మరల ఆలోచించు
reconsideration :(n.)పునరాలోచన
record :(v.t.)వ్రాసిపెట్టు(n.)దస్తావేజు
recount :(v.t.)చెప్పు
recover :(v.t.)మరల స్వాధీనము చేసికొను
recreation :(n.)వినోదకాలక్షేపము
recruit :(v.t.)క్రొత్తగా చేర్చుకొను
rectangle :(n.)దీర్ఘ చతురస్రము
rectify :(v.t.)సరిదిద్దు
rectum :(n.)పురీషనాళము

recur :(v.i.)మరల సంభవించు
recurring :(a.)తిరిగి తిరిగి వచ్చెడు
red :(a.)ఎఱ్ఱని(n.)ఎఱుపు రంగు
redeem :(v.t.)విడిపించు
redeemer :(n.)రక్షకుడు
redemption :(n.)విమోచనము
redhanded :(a.)అప్పుడే నేరము చేసిన
red-hot :(a.)ఎఱ్ఱగా కాలిన
redness :(n.)ఎఱుపు
redress :(v.t.)సరిదిద్దు
reduce :(v.t.)తగ్గించు
reduction :(n.)తగ్గింపు
redundant :(a.)అతిశయమైన
reed :(n.)రెల్లు
reef :(n.)గట్టు
reek :(n.)ఆవిరి
reel :(v.i.)తూలుచు నడచు
re-enforce :(v.t.)బలపడు
re-enter :(v.t. & v.i.)తిరిగి ప్రవేశించు
refection :(n.)అల్పాహారము
refer :(v.t.)సూచించు; అడుగు
referee :(n.)మధ్యస్థుడు
reference :(n.)ఉదాహరించుట
refine :(v.t.)పరిశుద్ధము చేయు
refinement :(n.)నాగరకత
refinery :(n.)శుద్ధము చేయు కర్మాగారము
reflect :(v.i.)తలపోయు
reflection :(n.)పరావర్తనము
reflective :(a.)ఆలోచన గల
reflux :(n.)పోటు
reform :(n.)సంస్కరణ(v.t.)సంస్కరించు
reformation :(n.)సంస్కరణ

refraction :(n.) వక్రీభవనము
refrain :(v.i.) తొలగు
refrain :(n.) పల్లవి
refresh :(v.t.)) సేద దీర్చు
refreshment :(n.)అల్పాహారము
reft :(n.)బీట
refuge :(n.)ఆశ్రయము
refugee :(n.)శరణార్థి
refund :(v.t.)త్రిప్పి ఇచ్చు
refusal :(n.)నిరాకరణము
refuse :(v.t.)తిరస్కరించు
refute :(v.t.)ఖండించు
regain :(v.t.)మరల పొందు
regal :(a.)రాజ సం.
regale :(n.)గొప్పవిందు
regalia :(n.)రాజచిహ్నములు
regard :(n.)లక్ష్యము, గౌరవము
(v.t.)తలచు; గౌరవించు
regarding :(p.)గురించి
regardless :(a.)లక్ష్యము లేని
regent :(n.)రాజప్రతినిధి
regicide :(n.)రాజహత్య
regime :(n.)రాజ్యపాలన
regiment :(n.)గొప్ప సైన్యవిభాగము
region :(n.)ప్రాంతము
regional :(a.)ప్రాంతీయ
register '(a.)రిజిష్టరు; పట్టీ
regressive :(a.)తిరోగమనమైన
regret .(v t.)విచారించు
regrettable '(a.)విచారించదగిన
regular :(a.)సక్రమమైన
rehearse :(v.t.)తిరిగి చెప్పు
reign :(n.)ఏలుబడి
rein :(n.)కళ్లెపు పగ్గము
reindeer :(n.)ధ్రువపు జింక
reinless :(a.)కళ్లెము లేని
reiterate :(v.t.)నొక్కి చెప్పు
reject :(v.t.)నిరాకరించు
rejoice :(v.i.)సంతోషించు
rejoin :(v.t.)మరల చేరు
relate :(v.t.)చెప్పు
related :(a.)సంబంధము కల
relation :(n.)సంబంధము; చుట్టము
relative :(n.)చుట్టము
relativity :(n.)తారతమ్యము
relay .(v.t.)ప్రసారము చేయు
release :(v.t.)విడిచిపెట్టు
relegate :(v.t.)పంపి వేయు
relent :(v.i.)కనికరపడు
relevant :(a.)సంబంధము కల
reliable :(a.)నమ్మదగిన
reliance :(n.)నమ్మకము
relic :(n.)శేషము
relief :(n.)సాహాయ్యము
relieve :(v.t.)ఉపశమనము చేయు
religion :(n.)మతము
relinquish :(v.t.)విడిచిపెట్టు
relish :(v.t.)ఇష్టపడు
reluctant :(a.)ఇష్టములేని
remain :(v i.)ఉండు; మిగులు
remainder :(n.)శేషము
remand :(n.)చెఱ
remark :(v.t. & v.i.)గుర్తించి చెప్పు
remarkable :(a.)అసాధారణమైన
remedy :(n.)మందు; పరిహారము
remember :(v.t.)జ్ఞాపకముంచుకొను

remind :(v.t.)జ్ఞాపకము చేయు
reminiscence :(n.)జ్ఞాపకము
remission :(n.)తగ్గింపు
remit :(v.t.)పంపు
remnant :(n.)శేషము
remorse :(n.)పశ్చాత్తాపము
remote :(a.)దూరపు
remove :(v.t.)తొలగించు
remuneration :(n.)పారితోషికము
renaissance :(n.)పునరుజ్జీవనము
render :(v.t.)చేయు
renew :(v.t.)తిరిగి ఆరంభించు
renounce :(v.t.)పరిత్యజించు
renown :(n.)ప్రఖ్యాతి
rent :(n.)అద్దె
repair :(v.t.)బాగుచేయు
repast :(n.)భోజనము
repay :(v.t.)తిరిగి చెల్లించు
repeal :(v.t.)కొట్టివేయు
repeat :(v.t.)తిరిగి చెప్పు
repentance :(n.)పశ్చాత్తాపము
repetition :(n.)చెప్పినదే చెప్పుట
replenish :(v.t.)పూర్తిగా నింపు
reply :(n.)జవాబు
report :(n.)వృత్తాంతము
repose :(n.)నిద్ర
reprehend :(v.t.)గద్దించు
represent :(v.t.)చెప్పు
representation :(n.)ప్రాతినిధ్యము
representative :(n.)ప్రతినిధి
repression :(n.)అణచుట
reprimand :(n.)చీవాట్లు
reproach :(v.t.)నిందించు
reprooof :(n.)చీవాట్లు
reptile :(n.)సరీసృపము
republic :(n.)గణతంత్రరాజ్యము
repudiate :(v.t.)కాదను
reputable :(a.)కీర్తిగల
reputation :(n.)కీర్తి
request :(n.)మనవి
require :(v.t.)కోరు
requisite :(a.)కావలసిన
requital :(n.)ప్రతీకారము
rescind :(v.t.)కొట్టివేయు
rescue :(n.)రక్షణము
research :(n.)పరిశోధన
resemblance :(n.)పోలిక
resent :(v.t. & v.i.)కోపించు
reserve :(v.t.)నిలిపి పెట్టు
reservoir :(n.)జలాశయము
reside :(v.i.)నివసించు
residence :(n.)నివాసము
residue :(n.)అవశిష్టము
resignation :(n.)రాజీనామా
resist :(v.t.)ఎదిరించు
resolution :(n.)తీర్మానము
resolve :(v.i.)నిశ్చయించుకొను
resonance :(n.)ప్రతిధ్వని
resort :(v.i.)అనుసరించు
resource :(n.)సాధనము, వనరు
resourceful :(a.)సమయోచిత బుద్ధి గల
respect :(n.)గౌరవము
respectable :(a.)మర్యాదగల
respiration :(n.)శ్వాసక్రియ
respite :(n.)విశ్రాంతి

response :(n.)బదులు
responsibility :(n.)బాధ్యత
rest :(n.)విశ్రాంతి
restaurant :(n.)భోజన వసతి గృహము
restless :(a.)కలత చెందిన
restrain .(v t.)అడ్డగించు
restriction :(n.)నియమము
result :(n.)ఫలితము
resume :(n.)సంగ్రహము
retail :(n.)చిల్లర వ్యాపారము
retain :(v.t.)నిలిపి యుంచు
retaliation :(n.)ప్రతీకారము
retard :(v.t.)ఆటంకపరచు
retention :(n)జ్ఞాపకశక్తి
retinue :(n.)పరివారము
retire :(v.i.)విశ్రాంతి గైకొను
retreat :(v.i.)వెనుకకు తగ్గు
retrench :(v.t.)తగ్గించు
retrieve :(v.t.)బాగుచేయు
retrograde :(a.)వెనుకకు పోవునట్టి
retrospect :(n.)గతావలోకనము
return :(v.i.)తిరిగి వచ్చు
reveal :(v.t.)తెలియజేయు
revenge :(n.)ప్రత్యపకారము
revengeful :(a)పగపట్టిన
revenue :(n.)రాబడి
reverberation :(n.)ప్రతిధ్వని
reverence :(n.)భక్తి
reverend :(a.)పూజ్యుడైన
reverie :(n.)పరధ్యానము
reverse :(n.)అపజయము
revert :(v.t.)తొల్లిటి స్థితికి వచ్చు
review :(n.)పునర్విమర్శనము
revise .(v.t.)చూచి సవరించు
revival :(n.)పునరుద్ధరణము
revive .(v t.)పునరుద్ధరించు
revoke :(v.t.)రద్దు చేయు
revolt :(n.)తిరుగుబాటు
revolution :(n.)విప్లవము
revolutionary :(a.)విప్లవకరమైన
revolve :(v.t. & v.i.)చుట్టి వచ్చు
revulsion :(n.)అసహ్యము
reward :(n.)బహుమానము
rheumatism :(n.)కీళ్లవాతము
rhinoceros :(n.)ఖడ్గమృగము
rhyme :(n.)అంత్యప్రాసము
rhythm :(n.)తాళము, లయ
rib :(n)ప్రక్క ఎముక
ribbon .(n.)నాడా, నవారు
rice :(n.)బియ్యము
rich :(a.)ధనవంతుడైన
richness :(n.)ఐశ్వర్యము
rid :(v.t.)తప్పించు
riddance :(n.)విమోచనము
riddle :(n.)కఠిన సమస్య; జల్లెడ
ride :(v.t.)సవారిచేయు
ridge :(n.)గట్టు
ridicule :(n.)ఎగతాళి
rife :(a.)అంతటనున్న
rift :(n.)పగులు, బీట
right :(a.)న్యాయమైన, సరియైన
righteous :(a.)న్యాయబుద్ధిగల
rigid :(a.)కఠినమైన
rigorous :(a.)కఠినమైన
rim :(n.)అంచు
ring :(n.)ఉంగరము

ringleader :(n.)మొనగాడు
rinse :(v.t.)నీటిలో జాడించు
riot :(n.)దొమ్ములాట
rip :(v.t.)చీల్చు
ripe :(n.)పండిన
ripple :(n.)చిన్న అల
rise :(v.t.)లేచు, ఉదయించు
rising :(a.)ఉదయించుచున్న
risk :(n.)హాని
risky :(a.)అపాయమైన
rituals :(n.)కర్మకాండ
rival :(n.)పోటీదారుడు
rivalry :(n.)పోటీ
rive :(v.t.)చీల్చు
river :(n.)నది
rivet :(n.)ఇనుపచీల
rivulet :(n.)చిన్న ఏఱు
road :(n.)బాట
roam :(v.i.)ఊరక తిరుగు
roar :(v.i.)గర్జించు
roast :(v.t.)వేచు
rob :(v.t.)దోచుకొను
robber :(n.)దొంగ
robbery :(n.)దొంగతనము
robe :(n.)అంగీ
robust :(a.)బలము గల
rock :(n.)పెద్దఱాయి
rocket :(n.)తారాజువ్వ, రాకెట్
rod :(n.)కమ్మి
roe :(n.)ఆడుదుప్పి
rogue :(n.)మోసగాడు
roguery :(n.)మోసము
role :(n.)చర్య; పాత్ర
roll :(v.t.)దొర్లించు
romance :(n.)కల్పితకథ
roof :(n.)ఇంటిపైకప్పు
roofless :(a.)పైకప్పులేని
room :(n.)గది; చోటు
roomy :(a.)విశాలమైన
root :(n.)వేరు; ధాతువు
rope :(n.)లావు త్రాడు
rosary :(n.)జపమాల
rose :(n.)గులాబి పువ్వు
rose-water :(n.)పన్నీరు
rosewood :(n.)నల్లచేవ మ్రాను
rot :(v.i.)క్రుళ్లు
rotate :(v.i.)చక్రము వలె తిరుగు
rotation :(n.)భ్రమణము
rote :(n.)వల్లె, సంత
rotten :(a.)క్రుళ్లిన
rough :(a.)కఱుకైన
roughly :(adv.)సుమారుగా
round :(a.)గుండ్రని
roundabout :(a.)చుట్టు
roundness : (n.) గుండ్రదనము
rouse :(v.t.)నిద్ర లేపు; పురిగొల్పు
rout :(v.t.)ఓడించు
route :(n.)మార్గము
routine :(n.)వాడుక
rove :(v.t. & v.i.)తిరుగు
row :(n.)అల్లరి; వరుస
rowdy :(n.)కలహశీలుడు
royal :(a.)రాజార్హమైన
royally :(adv.)రాజు వలె
royalty :(n.)కప్పము
rub :(v.i.)రాచు(n.)ఆటంకము

rubber :(n.)రాచువాడు; రబ్బరు
rubbish :(n.)చెత్త
ruby :(n.)కెంపు
rudder .(n.)చుక్కాని
ruddy :(a.)ఎఱ్ఱని
rude :(a.)మోటైన
rudely :(adv.)మోటుగా
rudiment :(n.)మూలము
rueful :(a.)దుఃఖకరమైన
ruffian :(n.)పాతకుడు
ruffle :(n.)కలత
rug :(n.)కంబళి
rugged :(n.)పెడసరమైన
ruin :(v.t.)పాడుచేయు
ruinous :(a.)వినాశకరమైన
rule:(n.)అధికారము; నిబంధన(v.t.)ఏలు
ruler :(n.)ప్రభువు
rumble :(v.i.)మెల్లగా గర్జించు
ruminate :(v.t. & v.i.)నెమరు వేయు
rummage .(n.)అన్వేషణము
rumour :(n.)వదంతి
rump :(n.)పిఱుదు
rumple ·(n.)ముడత
run :(v.i.)పరుగెత్తు(n.)పరుగు; చిన్న ఏఱు
ruddy :(a.)ఎఱ్ఱని
rude :(a.)మోటైన
rudely :(adv.)మోటుగా
rudiment :(n.)మూలము
rueful :(a.)దుఃఖకరమైన
ruffian :(n.)పాతకుడు
ruffle :(n.)కలత
rug :(n.)కంబళి
rugged :(n.)పెడసరమైన
ruin :(v.t.)పాడుచేయు
ruinous :(a.)వినాశకరమైన
rule:(n.)అధికారము; నిబంధన(v.t.)ఏలు
ruler :(n.)ప్రభువు
rumble :(v.i.)మెల్లగా గర్జించు
ruminate :(v.t. & v i.)నెమరు వేయు
rummage :(n.)అన్వేషణము
rumour :(n.)వదంతి
rump :(n.)పిఱుదు
rumple ·(n.)ముడత
run :(v.i.)పరుగెత్తు(n.)పరుగు; చిన్న ఏఱు
rupee :(n.)రూపాయి
rupture :(n.)పగులు; కలహము
rural :(a)గ్రామ సం.
ruse :(n.)తంత్రము
rush :(v.i.)వేగముతో పోవు(n.)రెల్లు
rust :(n.)త్రుప్పు
rustic :(a.)పల్లెటూరి(n.)పల్లెటూరివాడు
rusticity :(n.)మోటుదనము
rustle :(n.)మర్మర ధ్వని
rustling :(n.)మర్మర ధ్వని
rusty ·(a.)త్రుప్పు పట్టిన
ruth :(n.)కనికరము
ruthless :(a.)కనికరము లేని
ryot :(n.)సేద్యకాడు

S

Sabbath : (n) క్రైస్తవుల విశ్రాంతి దినము
sabre : (n) వంకరైన పట్టాకత్తి
sac : (n) సంచి

saccharine : (a) శర్కరాస్వభావము గల
sack : (n) గోనెసంచి
sacrament : (n) సంస్కారము
sacred : (a) పవిత్రమైన
sacrifice : (n) త్యాగము; బలి (vt) త్యాగము చేయు
sacrilege : (n) దైవద్రోహము (n) దైవద్రోహియైన
sacrilegious : (a) దైవద్రోహియైన
sad : (a) విచారముగల
sadden : (vt) దుఃఖపెట్టు
saddle : (n) జీను; పడవి
sadly : (adv) దుఃఖముగా
sadness : (n) విచారము
safe : (a) భద్రమైన
safeguard : (n) రక్షణము
safely : (adv) భద్రముగా
safety : (n) రక్షణము; క్షేమము
saffron . (n) కుంకుమపువ్వు
sagacious : (a) వివేకముగల
sagacity : (n) తీక్ష్ణబుద్ధి
sage : (n) వివేకి; ఋషి
Sagittarius · (n) ధనుస్సు
sago : (n) సగ్గుబియ్యము
said : (a) పైన చెప్పబడిన
sail : (n) తెరచాప;ఓడ;సముద్ర యానము (vi) ఓడలో పోవు
sailor : (n) నావికుడు
saint · (n) ఋషి; పునీతుడు
saintly : (a) పవిత్రమైన
sake : (n) నిమిత్తము

salable : (a) అమ్ముడుపోవునట్టి
salaried : (a) జీతముగల
salary : (n) జీతము
sale : (n) అమ్మకము
salesman : (n) అమ్మువాడు
salient · (a) ప్రధానమైన
saline . (a) ఉప్పని
saliva · (n) లాలాజలము
sallow : (a) పాలిపోయిన
sally · (n) నిర్గమనము
salmon : (n) ఒకజాతిచేప
saloon : (n) అందమైన పెద్దగది
salt : (n) ఉప్పు
saltish (a) ఉప్పని
saltness . (n) ఉప్పదనము
saltpetre · (n) సురేకారము
salubrious : (n) ఆరోగ్యకరమైన
salutary : (a) శ్రేయస్కరమైన
salutation . (n) అభివందనము
salute : (n) నమస్కారము (vt)నమస్కరించు
salvation : (n) ముక్తి; రక్షణము
salver . (n) తాంబాళము
salvo : (n) సాకు; నెపము
same : (a) ఒకేమాదిరియైన
sample : (n) మాదిరి
sanative : (a) ఆరోగ్యకరమైన
sanatorium . (n) ఆరోగ్యాశ్రమము
sanctify : (vt) పవిత్రముచేయు
sanction : (n) అనుమతి(vt) ఆజ్ఞ ఇచ్చు
sanctity : (n) పావనత్వము
sanctuary : (n) గర్భగుడి

sand : (n) ఇసుక
sandals : (n) పాదరక్షలు
sandalwood : (n) గంధపుచెక్క
sandpaper : (n) గరుకుకాగితము
sane : (a) వెఱ్ఱిలేని
sanguine : (a) రక్తపుష్టిగల
sanitary : (a) ఆరోగ్యరక్షణ సం.
sanitation : (n) ఆరోగ్యరక్షణము
sanity : (n) బుద్ధిస్వాధీనము
Sanskrit · (n) సంస్కృతము
sap : (n) సారము; రసము(n) పీల్చు
sapful : (a) రసముగల
sapid : (a) రుచిగల
sapidity . (n) రుచి
sapience : (n) జ్ఞానము
sapient : (a) జ్ఞానముగల
sapless : (a) రసములేని
sapling : (n) మొలక
sarcasm · (n) అపహాస్యము
sarcastic : (a) ఎత్తిపొడుచునట్టి
sardonic : (a) వికృతమైన
sarsaparilla : (n) సుగంధపాల
Satan : (n) పిశాచాధిపతి
satchel : (n) చిన్నసంచి
sate : (vt) తృప్తిపఱచు
satellite : (n) ఉపగ్రహము
satiate : (vt) సంపూర్ణముగ తృప్తి పఱచు
satiation : (n) సంతుష్టి
satire : (n) అపహాస్యముతోకూడిన దూషణకావ్యము
satisfaction : (n) తృప్తి
satisfactory : (a) తృప్తికరమైన
satisfy : (vt) తృప్తిపఱచు
saturate : (vt) పూర్ణముగనింపు
saturation : (n) సంతృప్తము
Saturday : (n) శనివారము
Saturn : (n) శనిగ్రహము
saucer : (n) చిన్నపళ్లెము
saucy : (n) అణకువలేని
savage : (a) క్రూరమైన; అనాగరకమైన
(n) అనాగరకుడు
savant · (n) పండితుడు
save : (vt) రక్షించు(p.) తప్ప
saviour : (n) రక్షకుడు
savour : (n) రుచి; గుణము
savourless . (a) రుచిలేని
savoury : (a) ఇంపైన
saw : (n) ఱంపము
say : (vt) చెప్పు
saying : (n) సామెత; వాక్యము
scabbard : (n) ఖడ్గకోశము
scabies : (n) గజ్జి
scaffold : (n) పరువంజా
scale : (n) కొలతబద్ద; పొలుసు; త్రాసుసిబ్బి(vt) ఎక్కు
scalp : (n) నెత్తి చర్మము
scamp : (n) అయోగ్యుడు
scamper : (vi) వేగముగా పరుగెత్తు
scandal : (n) అపవాదము
scandalize : (vt) అపకీర్తి కలిగించు
scandalous : (a) అపకీర్తికరమైన
scant : (a) కొంచెము
scanty : (a) స్వల్పమైన
scapegoat : (n) బలిపశువు

scapula (n) అంసఫలకము
scar : (n) గాయవు మచ్చ
scarce . (a) అరుదైన
scarcely · (adv) తక్కువగా
scarcity (n) అరుదు;కఱవు
scare . (vt) బెదరించు
scarecrow (n) వెఱబొమ్మ
scathing (a) గాయపఱచెడు
scatter (vt) చెదరగొట్టు
scavenge (vt) ఊడ్చు; శుభ్రపఱచు
scene : (n) రంగము; దృగ్గోచరమగు ప్రదేశము
scenery : (n) ప్రకృతిదృశ్యము
scent (n) వాసన
sceptic (a) సందేహించెడు
scepticism · (n) సందేహము
sceptre (n) రాజదండము
schedule : (n) పట్టీ
scheme · (n) ఉపాయము;కుట్ర; ప్రణాళిక
schism . (n) భేదము
scholar : (n) విద్యార్థి;పండితుడు
scholarship : (n) విద్యార్థివేతనము; పాండిత్యము
school . (n) పాఠశాల
schoolfellow : (n) సహాధ్యాయి
schooling (n) చదువు
science · (n) శాస్త్రము
scientist : (n) శాస్త్రవేత్త
scintillant : (a) తళతళమనెడు
scion : (n) పల్లవము
scissor : (vt) కత్తిరించు
scissors : (n) కత్తెర
sclerotic · (a) దృఢమైన
scoff : (n) పరిహాసము(vi) పరిహసించు
scoffingly . (adv) ఎగతాళిగా
scold (n) తిట్టు; గద్దించు
scoldng : (n) తిట్టు
scope : (n) అవకాశము; ఉద్దేశ్యము
scorch : (vt) తగులబెట్టు
score : (n) ఇరువది; కారణము
scorn : (n) తిరస్కారము(vt) తిరస్కరించు
scornfully : (adv) తిరస్కారముగా
Scorpio : (n) వృశ్చికరాశి
scorpion : (n) తేలు
scot : (n) పన్ను
scot-free : (a) పన్నులేని;హానిలేని
scoundrel : (n) దుష్టుడు
scour : (vt) రుద్దికడుగు
scourge : (n) కొరడా
scout : (n) బాలభటుడు;చారుడు
scowl : (vi) కనుబొమ ముడివేయు
scramble : (vi) ప్రాకులాడు
scrap : (n) ముక్క
scrape : (vi) గోకు; తుఱుము
scraper : (n) కోరము
scratch : (vt) గోకు; గీచు
scrawl : (vt& vi) అశ్రద్ధగావ్రాయు
scream : (vt& vi) అఱచు(n.) అఱపు
screen : (n) తెర(v.t.) రక్షించు
screw : (n)మరమేకు
scribble . (vt) తొందరగా వ్రాయు
scribe : (n) రచయిత; లేఖకుడు
script : (n) వ్రాతప్రతి; లిపి

Scripture (n) వేదము
scroll · (n) కాగితపుచుట్ట
scrotum (n) ముష్కగోణి
scrub : (vt) తోము
scruple (n) న్యాయాన్యాయసంశయము
scrupulous : (a) న్యాయబుద్ధిగల
scrutinise : (vt) పరిచూచు
scrutiny : (n) సూక్ష్మపరీక్ష
scuffle . (n) కలహము
sculptor · (n) శిల్పి
sculpture · (n) శిల్పవిద్య
scurrilous (a) దూషణచేసెడు
scurvy : (n) శీతాదము
scythe : (n) కొడవలి
sea : (n) సముద్రము
sea-breeze (n) సముద్రపుగాలి
seafarer . (n) నావికుడు
seal : (n) ముద్ర; సీకా; ఒకసముద్ర జంతువు(vt) సీకావేయు
seam : (n) కుట్టు; అతుకు
seamster · (n) కుట్టుపనివాడు
seaport : (n) ఓడరేవు
sear : (n) ఎండిపోయిన
search (vt) వెదకు
seashore : (n) సముద్రతీరము
season (n) కాలము; ఋతువు
seat : (n) ఆసనము(vt) కూర్చుండబెట్టు
sebacious : (a) క్రొవ్వు పం.
secede : (vt) వేఱగు
secession · (n) వేఱగుట
seclude : (vt) వేఱుగనుండజేయు
secluded : (a) వేఱైన
seclusion : (n) వేఱుగానుండుట
second : (a) రెండవ
secondary : (a) రెండవ; ముఖ్యము కాని
second-hand : (a) ప్రాత
secrecy : (n) రహస్యము(a) రహస్యమైన
secretary : (n) కార్యదర్శి
secretion : (n) స్రావము
secretly . (adv) రహస్యముగా
sect . (n) శాఖ;తెగ
section . (n) భాగము
sector · (n) వృత్తఖండము
secular (a) లౌకిక
secularism ; (n) లౌకికభావము
secure · (vt) సంపాదించు
security · (n) రక్షణము; హామీ
sediment : (n) మస్టు
sedition . (n) రాజద్రోహము
seduce : (vt) దుర్మార్గమునకు త్రిప్పు
seducer : (n) దుర్బోధకుడు
sedulous : (a) విడువకపనిచేసెడు
see : (vt&vi) చూచు
seed : (n) విత్తనము
seedling : (n) మొక్క
seeing · (n) దృశ్యము
seek : (vt) వెదకు;కోరు
seem : (vi) కనబడు
seeming : (a) బయటికి కనబడెడు
seemingly . (adv) చూపునకు
seemly : (a) యుక్తమైన
seer : (n) దీర్ఘదర్శి

segment : (n) ఖండము
segregate : (vt) వేఱుగనుంచు
seismograph . (n) భూకంపవేగము తెలిసికొనుటకు యంత్రము
seize . (vt) వశపఱచుకొను
seizure : (n) పట్టుకొనుట
seldom (adv) అరుదుగ
select : (vt) ఏరుకొను
selection : (n) ఏరుకొనుట
self : (n) తాను
self-conceit . (n) అహంకారము
self-confidence : (n) ఆత్మవిశ్వాసము
self-control : (n) దమము
self-deceit . (n) భ్రమ
self-defence : (n)ఆత్మరక్షణ
self-denial : (n) వైరాగ్యము
self-devotion : (n) ఆత్మార్పణము
self-evident . (a) ప్రత్యక్షమైన
self-help : (n) స్వయం సాహాయ్యము
self-importance : (n) గర్వము
selfish (a) స్వార్థపరుడైన
selfishness . (n) స్వార్థపరత్వము
selfless . (a) స్వార్థరహితమైన
self-made : (a) తనంతటతాను వృద్ధికివచ్చిన
self-praise : (n) ఆత్మస్తుతి
self-reliance : (n) స్వశక్తినేనమ్ముకొనుట
self-respect (n) ఆత్మగౌరవము
self-sacrifice : (n) ఆత్మార్పణము
self-same : (a) అదే
self-seeker : (n) స్వప్రయోజనపరుడు
self-sufficiency : (n) స్వయంపోషకత్వము
self-violence : (n) ఆత్మహత్య
self-will : (n) హఠము; పట్టుదల
sell . (vt) అమ్ము
seller : (n) అమ్మెడువాడు
semblance . (n) పోలిక
semen : (n) వీర్యము; శుక్రము
seminary : (n) పాఠశాల
senate : (n) శిష్టసభ
send : (vt) పంపు
senility . (n) వార్ధక్యము
senior . (a) జ్యేష్ఠుడైన
sensation (n) క్షోభము
sense . (n) ఇంద్రియము;జ్ఞానము; అర్థము
sensible (a) వివేకముగల
sensitive : (a) సున్నితమైన
sensual (a) విషయాసక్తుడైన
sensuality : (n) విషయాసక్తి
sentence : (n) వాక్యము; శిక్ష
sentient : (a) చైతన్యముగల
sentiment : (n) భావము
sentinel : (n) కావలివాడు
sentry . (n) కావలి
separate : (vt) వేఱుచేయు(a) వేఱైన
separation (n) వేఱగుట
sepoy : (n) సిపాయి
September : (n) సెప్టెంబరు
septic . (a) కుళ్లజేయునట్టి
sepulchre (n) సమాధి

sequel : (n) పైన జరుగబోవునది
sequence : (n) అనుక్రమము
sere : (a) ఎండిపోయిన
serene : (a) ప్రశాంతమైన
serf : (n) దాసుడు
serfdom : (n) దాస్యము
serial : (a) వరుసయైన
series : (n) పరంపర
serious : (a) తీవ్రమైన
sermon : (n) ధర్మోపదేశము
serpent : (n) పాము
serpentine : (n) పామువంటి
serum : (n) రసి
servant : (n) సేవకుడు
serve : (vt) సేవచేయు
service : (n) సేవ
serviceable : (a) ఉపయుక్తమైన
servitude : (n) దాస్యము; సేవ
sesame : (n) నువ్వులు
session : (n) సభకూడుట; సమావేశము
set : (n) జత; సమూహము (a) స్థిరమైన(vi)అస్తమించు(vt)అమర్చు
setback : (n) తగ్గుదల
set square : (n) మూల మట్టము
settle : (vt) నిర్ణయించు
settlement : (n) ఒప్పందము;తీర్పు
seven : (n&a) ఏడు
sevenfold : (a&adv) ఏడంతలు
seventeen : (n&a) పదునేడు
seventy : (n&a) డెబ్బది
sever : (vt) ఖండించు
several : (a) అనేకమైన
severally : (adv) వేర్వేరుగ
severance : (n) ఛేదించుట
severe : (a) తీవ్రమైన
sew : (vt) కుట్టు
sewage : (n) మురికినీటికాలువల ఏర్పాటు
sex : (n) స్త్రీ పురుషభేదము
shabby : (a) అసహ్యకరమైన
shackle : (n) సంకెల
shade : (n) నీడ; చాటు
shadow : (n) ఛాయ;నీడ;ప్రతిబింబము
shady : (a) నీడనిచ్చెడు
shaft : (n) బాణము
shake : (vt) కదల్చు: (n) కదలిక
shaky : (a) వణకుచున్న
shallow : (a) లోతులేని
sham : (n) మోసము
shame : (n) సిగ్గు; అవమానము
shameless : (a) సిగ్గుమాలిన
shape : (n) ఆకారము
share : (n) భాగము
shareholder : (n) భాగస్థుడు
shark : (n) సొరచేప
sharp : (a) పదనైన; చురుకైన
sharpen : (vt) పదనుపెట్టు
sharper : (n) మోసగాడు
shatter : (vt) నాశనముచేయు
shave : (vt)క్షౌరముచేయు
shaver : (n) క్షురకుడు
shaving : (n) క్షౌరము
shawl : (n) శాలువ
she : (pro) ఆమె; ఈమె

sheaf . (n) వన
shear . (vt) కత్తిరించు
sheath : (n) కత్తిఒఱ
sheathe · (vt) ఒఱలోనుంచు
shed : (vt) రాల్చు(n) కొట్టము; గుడిసె
sheep : (n) గొఱ్ఱె
sheer : (a) శుద్ధమైన
sheet . (n) కాగితము; దుప్పటి
shell : (n) పై పెంకు; గుల్ల
shelter . (n) ఆశ్రయము
shelve : (vt) త్రోసియుంచు
shepherd ·(n)గొఱ్ఱెల కాపరి
sheriff : (n) ఒక అధికారి
shield : (n) డాలు
shift : (n) మార్పు
shine: (vt) ప్రకాశించు(n) ప్రకాశము
ship : (n) ఓడ
shipwreck : (n) నౌకాభంగము
shirk : (vt) తప్పించుకొను
shirt : (n) చొక్కాయి
shiver : (vi) వణకు
shoal . (n) గుంపు
shock · (n) దెబ్బ;అఘాతము
shoe : (n) పాదరక్ష
shoot : (vt) కాల్చు
shop: (n) అంగడి
shore : (n) తీరము
short : (n) పొట్టి; కొంచెము
shortage : (n) కొఱత
shortcoming : (n) తప్పిదము
shortcut . (n) అడ్డదారి
shorten : (vt) తగ్గించు

shortly : (adv) శీఘ్రముగనే
shot : (n) వేటు;గుండు
shoulder : (vt) వహించు(n) భుజము
shout · (n) అఱుపు(vt) అఱచు
shove : (vt) గెంటు
shovel : (n) పాఱ
show : (vt) చూపు (n) ఆట; మూరు
shower : (n) చినుకులు
showy : (a) డంబమైన
shred : (n) చీలిక
shrew : (n) గయ్యాళి
shrewd : (a) సూక్ష్మబుద్ధిగల
shriek : (n) కీచుమని అఱుపు
shrill : (a) కీచుమనెడు
shrimp : (n) మఱుగుజ్జు
shrine : (n) దేవాలయము
shnnk : (vi) ముకుళించు
shrivel : (vi) ముడుతలుపడు
shrub : (n) పొద
shrug : (vi) భుజములనుకదిలించు
shrunken : (a) ముడుచుకొన్న
shudder : (vi) భయముచే వణకు
shuffle : (n) మార్పు
shun · (vt) విసర్జించు
shunt : (vt) తప్పించు
shut : (vt) మూయు
shuttle · (n) నాడె
shy · (a) సిగ్గుగల
sick : (a) వ్యాధిగల; విసుగుచెందిన; డోకువచ్చునట్లున్న
sickle · (n) కొడవలి
sickness : (n) వ్యాధి; వమనేచ్ఛ
side (n.)ప్రక్క

side-glance :(n.)ఓరచూపు
sidereal :(a.)నక్షత్ర సం.
side-view :(n.)పార్శ్వదర్శనము
siege :(n.)ముట్టడి
sieve :(n.)జల్లెడ
sift :(v.t.)గాలించు
sigh: (n.)నిట్టూర్పు(v.i.)నిట్టూర్చు
sight :(n.)చూపు; వేడుక; దృశ్యము
sightly :(a.)అందమైన
sign :(n.)గుర్తు; చిహ్నము
signal :(n.)సంకేతము
signature :(n.)సంతకము
signet :(n.)ముద్రిక
significance :(n.)ప్రాముఖ్యము
significant .(a.)విశేషమైన
signify .(v.t.)తెలియజేయు
silence :(n.)నిశ్శబ్దము
silent :(a.)నెమ్మదియైన
silk :(n.)పట్టు
silkworm :(n.)పట్టుపురుగు
sill .(n.)గడప
silliness :(n.)అవివేకము; పిల్లతనము
silly :(a.)అవివేకియైన
silt .(n.)నీటి అడుగు బురద; ఒండ్రు మట్టి
silver :(n.)వెండి(v.t.)కళాయి వేయు
similar :(a.)సదృశమైన
similarity .(n.)పోలిక
simile :(n.)ఉపమానము
simmer :(v.i.)ఉడుకనారంభించు
simple :(a.)సామాన్యమైన
simpleton :(n.)అవివేకి
simplicity :(n)సాధారణత్వము
simplify :తేటపఱచు; సూక్ష్మము చేయు
simply :(adv.)కేవలము
simulate :(v.t.)నటించు
simultaneous :(a.)ఏకకాలమందైన
simultaneously :(adv.)ఏకకాలమందు
sin :(n.)పాపము(v.i.)పాపము చేయు
since :(p.)నుండి(conj.)కనుక; నుండి(adv.)క్రిందట
sincere :(a.)చిత్తశుద్ధి కల
sincerity :(n.)చిత్తశుద్ధి
sinew :(n.)స్నాయువు
sinewy :(a.)కండ పుష్టి గల
sing :(v.t. & v.i.)పాడు
single :(a.)ఒక; ఒంటరియైన
singular :(a.)అసాధారణమైన
sinister :(a.)చెడ్డ
sink :(v.i.)మునుగు
sinner :(n.)పాపి
sip :(v.t. & v.i.)కొంచెము కొంచెముగ పీల్చు
siphon :(n.)వంపుగొట్టము
sir :(n.)అయ్యా
sire :(n.)తండ్రి
siren .(n.)సైరన్
sister :(n.)సోదరి; దాది
sister-in-law :(n.)వదినె
sit :(v.i.)కూర్చుండు
site :(n)స్థలము
situated :(a.)ఉన్న
situation :(n.)స్థితి; ఉద్యోగము
six :(a & n.)ఆఱు
sixteen :(a. & n.)పదునాఱు

sixty .(n)అరువది
size .(n.)పరిమాణము
skeleton .(n.)అస్థిపంజరము
sketch :(n)చూచాయ పటము లేక వర్ణన
skew :(a.)వంకరయైన
skill ·(n.)నేర్పు
skin ·(n.)చర్మము
skin-deep ·(a.)పై పై
skip .(v i.)గంతు(v.t)విడిచిపెట్టిపోవు
skirt (n.)పావడ; పరికిణి
skull (n.)పుర్రె
sky :(n)ఆకాశము
slab ·(n.)పలక; ఘట్టము
slack :(a.)వదులైన; శ్రద్ధలేని
slackness :(n.)అశ్రద్ధ
slag :(n.)చిట్టెము
slake ·(v.t)చల్లార్చు
slander :(n.)అపనింద
slang :(n.)గ్రామ్యభాష
slant :(a.)ఏటవాలైన
slap .(v t)చఱచు
slash .(v.t)నఱకు
slate .(n.)పలక
slaughter .(v t.)వధించు
slave ·(n)బానిసీడు
slaver (n)చొంగ
slay :(v.t)చంపు
sledge ·(n.)చక్రములు లేని బండి
sleek (a.)నున్నని
sleep :(n.)నిద్ర(v.i.)నిదురించు
sleight :(n)మాయ
slender .(a.)దుర్బలమైన
slice :(n.)బద్ద
slide :(v.i.)జాఱు
slight (a.)స్వల్పమైన
slight :(v.t.)అలక్ష్యము చేయు
slim ·(a.)సన్నని
slime .(n.)బంకమన్ను
sling :(n.)ఒడిసెల
slip :(v.t.)జాఱవిడుచు(v.i)జాఱు
slippery ·(a.)జాఱెడు
slipshod :(a.)అశ్రద్ధయైన
slit :(n.)పగులు
slope (n.)ఏటవాలు
slot :(n.)కన్నము; చీలు
sloth :(n.)బద్ధకము
slovenly (a.)శుభ్రము లేని
slow :(a.)మెల్లని
slowly ·(adv)మెల్లగా
sludge :(n.)బురద
slug :(n.)సోమరి
sluggard :(n.)సోమరి
sluice :(n.)తూము; కాలువ
slumber :(n.)కునుకు
slur :(n.)కళంకము
sly :(a.)కపటమైన
slyness .(n.)కాపట్యము
smack :(n.)చఱపు
small :(a.)చిన్న; కొద్ది
smallpox :(n.)మశూచికము
smart .(a.)సూక్ష్మబుద్ధిగల; నీటైన
smash :(v.t.)పగులగొట్టు
smatter :(n.)అల్పజ్ఞానము
smear :(v.t.)పూయు
smell :(n.)వాసన(v t.)వాసనచూచు

smile (n)చిఱునవ్వు
smite (v t)కొట్టు; చంపు
smith (n)లోహపు పనివాడు
smog (n.)పొగమంచు
smoke (n)పొగ
smooth (a)నున్నని
smuggle (v.t)దొంగ వ్యాపారము చేయు
snag (n)ఆటంకము
snail (n.)నత్త
snake (n.)పాము
snap (v.t.)చటుక్కున త్రెంచు
snare (n)వల
snatch (v t.)లాగుకొను
sneer (v i & v t.)అపహాస్యము చేయు
sneeze (n.)తుమ్ము
snivel (n)చీమిడి
snore (n.)గుఱక
snot (n.)చీమిడి; నీచుడు
snout (n)పంది మొ. జంతువుల ముట్టె
snow (n)హిమము
snub (v.t.)చీవాట్లు పెట్టు
snuff (n)నస్యము
snug (v.i.)ముడుచుకొనిహాయిగా పడుకొను
so (adv & conj.)అలాగున; కనుక
soak (v.t.)నానబెట్టు
soap (n.)సబ్బు
soar (v.i.)పైకిపోవు
sob (v.i.)వెక్కి వెక్కి ఏడ్చు
sober (a.)నెమ్మది గల
sociable (a)స్నేహ బుద్ధిగల
social (a.)సాంఘికమైన
socialism (n)సామ్యవాదము
society (n.)సంఘము
sociology (n)మానవసమాజ శాస్త్రము
sock (n)పొట్టిమేజోడు
socket (n)పల్లము; గూడు
soda (n)క్షారము; పానీయము
sofa (n.)సోఫా
soft (a)మృదువైన
soil (n.)నేల; మన్ను; మృత్తిక
solace (n)ఓదార్పు
solar (a.)సూర్య సం.
solder (n)టంకపు పొడి
soldier (n.)సైనికుడు
sole (a)ప్రత్యేకమైన; ఒకడే
solemn (a)పవిత్రమైన
solicit (v.t.)ప్రార్థించు
solicitude (n.)వ్యాకులము
solid (n.)ఘనపదార్థము
solidarity (n)సంఘీభావము
solidify (v i)ఘనీభవించు
solitary (a.)ఏకాంతమైన
solstice (n.)అయనము
solubility (n.)కఱగెడు గుణము
solute (n.)ద్రావితము
solution (n.)జవాబు; ద్రావణము
solve (v.t)స్పష్టపఱచు
solvent (n.)ద్రావణి
sombre (a.)విచారముగానున్న
some (pro & a. & adv.)కొందఱు; కొన్ని; కొంత
somewhat (n.)కొంత

son :(n.)కొడుకు
song :(n.)పాట
songster :(n.)గాయకుడు
son-in-law :(n.)అల్లుడు
sonorous :(a.)మ్రోగెడు
soon :(adv.)శీఘ్రముగ
soot :(n.)పొగమసి
sooth :(n.)నిజము
soothe :(v.t.)ఓదార్చు
soothsay :(v.i.)భవిష్యత్తును చెప్పు
sop :(n.)లంచము
sophistry :(n.)కుతర్కము
sorcerer :(n.)మాంత్రికుడు
sorcery :(n.)మంత్ర విద్య
sordid :(a.)నీచమైన
sore :(n.)పుండు
sorrow :(n.)దుఃఖము
sorrowful :(a.)దుఃఖము గల
sorry :(a.)దుఃఖము గల
sort :(n.)విధము(v.t.)తరగతులుగా విర్చు ఱచు
soul :(n.)ఆత్మ
sound :(a.)గట్టి; న్యాయమైన(n.)ధ్వని
soup :(n.)పులుసు; చారు
sour :(a.)పుల్లని
source :(n.)మూలము
south :(n.)దక్షిణము
south-east :(n.)ఆగ్నేయదిక్కు
south-west :(n.)నైరృతి దిక్కు
sovereign :(n.)రాజు;రాణి;సార్వభౌముడు (a.)సార్వభౌమాధికారముగల
sovereignty :(n.)సార్వభౌమాధికారము
sow :(v.t. & v.i.)విత్తు

space :(n.)స్థలము; గగనము; రోదసి; అంతరిక్షము
spacious :(a.)విశాలమైన
spade :(n.)పాఱ
span :(n.)కాలము; దూరము
spare :(v.t.)ఇచ్చు
sparingly :(adv.)మితముగా
spark :(n.)అగ్నికణము
sparrow :(n.)పిచ్చుక
spate :(n.)ప్రవాహము
spawl :(n.)ఉమ్మి
speak :(v.t.)చెప్పు
speaker :(n.)మాట్లాడువాడు; అధ్యక్షుడు
spear :(n.)బల్లెము; ఈటె
special :(a.)ప్రత్యేకమైన
specific :(a.)నిర్దిష్టమైన
specify :(v.t.)సూచించు; వివరించు
specimen :(n.)మాదిరి
speck :(n.)మచ్చ; అణువు
spectacle :(n.)దృశ్యము
spectacles :(n.)సులోచనములు
spectator :(n.)ప్రేక్షకుడు
spectrum :(n.)రూపము
speculate :(v.t.)యోచించు; ఊహించు
speculation :(n.)చట్టా వ్యాపారము
speech :(n.)ఉపన్యాసము; మాటలాడుశక్తి
speechless :(a.)మూగ
speed :(n.)వడి
spell :(v.t.)అక్షరక్రమము చెప్పు(n.)మంత్రము
spell-bound :(a.)మంత్రబద్ధుడైన
spelling :(n.)వర్ణక్రమము

spend :(v.t.)వెచ్చించు
spendthrift :(n.)అతివ్యయము చేయువాడు
sperm :(n.)వీర్యము; శుక్రము
sphere :(n.)గోళము; మండలము
spherical :(a.)గోళాకారము గల
spice :(n.)సుగంధ ద్రవ్యము
spider :(n.)సాలె పురుగు
spike :(n.)పెద్ద మేకు
spill :(v.t.)ఒలకబోయు
spin :(v.t.)నూలువడుకు
spindle :(n.)కదురు
spine :(n.)ముల్లు; వెన్నెముక; వెన్ను
spinster :(n.)బ్రహ్మచారిణి
spirit :(n.)ఆత్మ; ప్రాణము; ఉత్సాహము
spiritual :(a.)ఆధ్యాత్మికమైన
spit :(v.i. & v.t.)ఉమియు
spite :(n.)పగ; ద్వేషము
spittle :(n.)ఉమ్మి
splash :(v.t.)చిలుకరించు
splendid :(a.)అద్భుతమైన
splendour :(n.)వైభవము
splinter :(n.)బద్ద
split :(v.t.)చీల్చు
spoil :(v.t.)చెరచు
spoke :(n.)బండిచక్రపు ఆకు; కమ్మి
spontaneous :(a.)అయత్నకృతమైన
spoon :(n.)గరిటె
sport :(n.)క్రీడ; ఆట
sportive :(a.)ఉల్లాసము గల
sportsman :(n.)క్రీడాకారుడు
spot :(n.)చోటు
spotless :(a.)నిష్కళంకమైన
spotted :(a.)మచ్చలుగల
spouse :(n.)భార్య
sprain :(n.)బెణుకు
spray :(n.)సన్న చినుకులు(v.t.)వెదజల్లు
spread :(v.t.)వ్యాపింపజేయు(v.i.)వ్యాపించు
sprightly :(a.)ఉల్లాసము గల
spring :(n.)వసంతకాలము; ఊట; తీగచుట్ట
sprinkle :(v.t.)చల్లు
spume :(n.)నురుగు
spur :(n.)ప్రేరేపణము
spurious :(a.)కపటమైన
spurn :(v.t.)నిరాకరించు
spy :(n.)గూఢచారి
squad :(n.)కొలది సమూహము
squander :(v.t.)వ్యర్థముగ ఖర్చుచేయు
square :(n.)చతురస్రము
squash :(n.)పానీయము
squat :(v.i.)కూర్చుండు
squeak :(v.i.)కీచుమని అరచు
squeeze :(v.t.)పిండు
squint :(a.)మెల్లకన్నుగల
squire :(n.)భూస్వామి
squirrel :(n)ఉడుత
stab :(v.t.)పొడుచు
stability :(n.)నిలుకడ
stable :(a.)నిలుకడైన(n.)గుఱ్ఱపుశాల
stack :(n.)వామి; కుప్ప
stadium :(n.)క్రీడలు జరుగు స్థలము

staff :(n.)కఱ్ఱ; ఉద్యోగుల సముదాయము
stag :(n.)మగదుప్పి
stage :(n.)రంగస్థలము; మజిలీ
stagger :(v.i.)ఊగులాడు
stagnant :(a.)నిలుకడయైన
stain :(n.)మచ్చ; అపకీర్తి
stainless :(a.)నిష్కళంకమైన
staircase :(n.)మెట్లు
stale :(a.)క్రొత్తది కాని
stalk :(n.)కాడ; తొడిమ
stall :(n.)అంగడి
stammer :(v.i. & v.t.)నత్తిగా మాటలాడు
stamp :(n.)ముద్ర; తపాలా బిళ్ల
stand :(v.i.)నిలుచు
standard :(n.)ప్రమాణము
stanza :(n.)పద్యము
staple :(a.)ముఖ్యమైన
star :(n.)నక్షత్రము
starch :(n.)గంజి
stare :(v.t. & v.i.)తేఱిచూచు
start :(v.i.)ఆరంభించు
startle :(v.i.)ఉలికిపడు
starvation :(n.)పస్తు
starve :(v.i.)పస్తుండు
state :(n.)స్థితి; రాజ్యము
statement :(n.)వాఙ్మూలము; ప్రకటన
statesman :(n.)రాజనీతిజ్ఞుడు
static :(a.)చలనము లేని
statics :(n.)స్థితి శాస్త్రము
station :(n.)స్థానము; పదవి
stationary :(a.)స్థిరమైన
stationery :(n.)వ్రాత సాధనములు
statistics :(n.)గణాంకశాస్త్రము
statue :(n.)విగ్రహము; ప్రతిమ
stature :(n.)ఔన్నత్యము
status :(n.)అంతస్తు; పదవి
statute :(n.)చట్టము
staunch :(a.)దృఢ విశ్వాసము గల
stay :(v.i.)ఉండు(v.t.)నిలుపు (n.)నిలుపుదల
steadfast :(a.)దృఢమైన
steady :(a.)నిలుకడయైన
steal :(v.t.)దొంగిలించు
stealth :(n.)రహస్యముగా జరిగించుట
stealthily :(adv.)రహస్యముగా
steam :(n.)ఆవిరి
steamer :(n.)ఆవిరి ఓడ
steed :(n.)గుఱ్ఱము
steel :(n.)ఉక్కు
steep :(a.)నిట్రమైన
steer :(v.t.)నడిపించు
stellar :(a.)నక్షత్ర సం
stem :(n.)కాడ
stench :(n.)కంపు
step :(n.)అడుగు; మెట్టు; చర్య
step-father :(n.)మాఱు తండ్రి
step-mother :(n.)సవతి తల్లి
stereotyped :(a.)స్థిరమైన
sterile :(a.)గొడ్డు
sterility :(n.)గొడ్డుతనము
stern :(a.)కఠినమైన
stick :(n)కఱ్ఱ(v.i.)అంటుకొను
sticky :(a)అంటుకొనెడు(v.t.) అంటించు

stiff :(vi)కఠినమైన
stiffen :(v.i.)బిగువగు
stifle :(v.t.)ఊపిరాడకుండ చేయు
stigma :(n.)వాత; కళంకము
stile :(n.)గంటము
still :(a.)నిశ్శబ్దముగానున్న; కదలని (adv.)ఇప్పటికిని
stimulate :(v.t.)పురికొల్పు
sting :(n.)కొండె(v.t.)కుట్టు
stink :(n.)కంపు
stipend .(n.)జీతము
stipulate :(v.t.)నిర్ణయించు
stir :(v.i.)కదలు
stirrup :(n.)కితాబు
stitch :(n.)కుట్టు
stock :(v.t.)చేర్చిపెట్టు
stockings :(n.)మేజోళ్లు
stomach :(n.)కడుపు
stone :(n.)ఱాయి
stool :(n.)స్టూలు
stoop :(v.i.)ముందుకు వంగు
stop :(v.t.)నిలుపు
stopper :(n.)బిరడ
store :(n.)అంగడి(v.t.)కూడబెట్టు
storey :(n.)అంతస్తు
stork :(n.)కొంగ
storm :(n.)తుపాను(v.t.)ముట్టడించు
story :(n.)కథ
stout :(a.)స్థూలమైన
straight :(a.)తిన్నని
strain :(v.i.)ప్రయాసపడు
strait :(n.)జలసంధి
strange :(a.)వింతయైన
stranger :(n.)క్రొత్తవాడు
strangle :(v.t.)గొంతు పిసికి చంపు
strap :(n.)వాడా
strategy :(n.)వ్యూహ రచనా విద్య
straw :(n.)ఎండుగడ్డి
stray :(a.)తప్పి వచ్చిన
stream :(n.)ప్రవాహము; వాగు
street :(n.)వీధి
strength :(n.)బలము
strengthen :(v.t.)నొక్కిచెప్పు
stretch :(v.t.)చాచు
strew :(v.t.)చల్లు
strict :(a.)కచ్చితమైన
stride (n.)పెద్దఅంగ
strife :(n.)కలహము
strike :(n.)సమ్మె(v.t.)కొట్టు
striking :(a.)ఆకర్షణీయమైన
string :(n.)దారము
stringent :(a.)తీవ్రమైన
strip :(n.)తునుక
stripe :(n.)చాఱ
strive :(v.i.)ప్రయత్నించు
stroke :(n.)దెబ్బ; గీత
stroll :(n.)విహారము
strong :(a.)బలమైన
structure :(n.)నిర్మాణము
struggle :(n.)పోరాటము
stubborn :(a.)హఠముగల
student :(n.)విద్యార్థి
study :(n.)చదువు (v.t. & v.i.)చదువుకొను
stuff :(n.)పదార్థము
stumble :(v.i.)తొట్రుపడు

stump :(n.)మొద్దు
stupid .(a)తెలివిలేని
stupor ·(n.)మైకము
sturdy .(a.)బలిష్ఠమైన
style :(n.)శైలి
subdue :(v.t.)అణచు
subject :(n)కర్త; విషయము
sublime :(a)గంభీరమైన
submarine .(n.)జలాంతర్గామి
submerge :(v.t.)మునిగిపోవు
submissive :(a.)విధేయుడైన
submit :(v.i.)విన్నవించు
subscribe :(v.t)అంగీకరించు; చందావేయు
subsequent :(a.)తరువాతి
subside :(v i.)అణగు
subsidy :(n.)సహాయధనము
subsistence :(n.)జీవనాధారము
substance :(n.)సారాంశము
substantiate .(v.t.)నిరూపించు
substitute :(n.)బదులు
subtle :(a.)సూక్ష్మమైన
subtraction :(n.)తీసివేత
succeed :(v.i.)గెలుపొందు
success :(n.)గెలుపు
succour .(n.)సాహాయ్యము
succumb :(v.i.)లోబడు
such :(a.)అట్టి
suck :(v.t.)పీల్చు
suddenly :(adv.)హఠాత్తుగ
sue :(v.t.)వ్యాజ్యెము వేయు
suffer :(v.t.)అనుభవించు
sufferance :(n.)క్షమ

sufficient :(a)వలసినంత
suffrage (n.)సమ్మతి
sugar :(n)చక్కెర
suggest ·(v.t.)సూచించు
suggestion ·(n.)సూచన
suicide :(n.)ఆత్మహత్య
suit .(n.)వ్యాజ్యెము; ప్రార్థన
suitable :(a.)తగిన
suitor :(n)ప్రేమికుడు
sully (vt.)మురికిచేయు
sulphur ·(n.)గంధకము
sultry :(n)ఉక్కగానున్న
sum .(n.)మొత్తము; లెక్క
summary :(n.)సంగ్రహము
summer ·(n.)వేసవికాలము
summit :(n.)శిఖరము
summon :(vt)పిలుచు
sumptuous :(a)విలువైన
Sun :(n.)సూర్యుడు
Sunday :(n.)ఆదివారము
sunstroke :(n.)వడదెబ్బ
superannuated:(a.)వృద్ధాప్యముచేత అశక్తుడైన
superficial :(a.)పైపైని
superfluous ·(a.)అనావశ్యకమైన
superhuman :(n.)దైవశక్తిగల
superior ·(a.)శ్రేష్ఠమైన
supersede :(vt)రద్దుచేయు
superstition :(n.)మూఢవిశ్వాసము
supervise :(vt.)పైవిచారణచేయు
supper :(n.)రాత్రిభోజనము
supplement :(n.)అనుబంధము
supply :(n.)సరఫరా

support :(n.)ఆధారము
suppose :(vt.)ఊహించు
suppress :(vt.)అణచు
supreme :(a.)సర్వోత్కృష్టమైన
sure :(a.)నిశ్చయమైన
surface :(n.)ఉపరిభాగము
surge :(n.)పెద్దఅల
surgeon :(n.)శస్త్రవైద్యుడు
surmount :(vt.)జయించు
surname :(n.)ఇంటిపేరు
surplus :(n.)అధికము
surprise :(n.)ఆశ్చర్యము
surrender :(vi.)లొంగిపోవు
surroundings :(n.)పరిసరములు
survey :(n.)అవలోకనము
surviving :(a.)బ్రతికియున్న
suspect :(vt.)సంశయించు
suspend :(vt.)వ్రేలాడగట్టు
suspicion :(n.)సందేహము
sustain :(vt.)పొందు
sustenance :(n.)జీవనము
swallow :(vt.)మ్రింగు
swamp :(n.)చిత్తడినేల; బురదనేల
swan :(n.)హంస
swarm :(n.)గుంపు
sway :(n.)అధికారము
swear :(vi.)ప్రమాణముచేయు
sweat :(n.)చెమట
sweep :(vt.)ఊడ్చు
sweet :(a.)తియ్యని(n.)తియ్యనిపదార్థము
sweetheart :(n.)ప్రియుడు; ప్రియురాలు
sweetness :(n.)మాధుర్యము

swell :(vi.)ఉబ్బు; వాచు
swelling :(n.)ఉబ్బు, వాపు
swerve :(vi.)మార్గమునుండితప్పు
swift :(a.)వేగమైన
swiftly :(adv.)వేగముగా
swiftness :(n.)వేగము
swim :(vi.)ఈదు; తేలు
swimmer :(n.)ఈతగాడు
swimming :(n.)ఈత
swindle :(vt.)మోసపుచ్చు
swindler :(n.)మోసగాడు
swine :(n.)పంది
swing :(n.)ఊగు
swinge :(vi.)గట్టిగాకొట్టు
switch :(vi.)మారు
swoon :(n.)మూర్ఛ
swoop :(vt.)తన్నుకొనిపోవు
sword :(n.)ఖడ్గము
swordplay :(n.)కత్తిసాము
swordsman :(n.)కత్తినుపయోగించుటయందునేర్పరి
syce :(n.)గుఱ్ఱపువాడు
sycophant :(n.)ఇచ్చకములాడువాడు
syllable :(n.)ఒకపదమందలిస్వరోచ్చారణ
syllabus :(n.)పాఠ్యభాగక్రమము
sylvan :(a.)గ్రామీయమైన
symbol :(n.)చిహ్నము
symmetry :(n.)సౌష్ఠవము
sympathetic :(a.)కనికరముగల
sympathize :(vi.)కనికరించు

sympathy :(n.)సానుభూతి; కనిక రము
symphonic :(a.)సుశ్రావ్యమైన
symptom :(n.)లక్షణము
synchronize:(vi.)ఏకకాలమందుజరుగు
syndicate :(n.)ప్రతినిధులసభ
synonym :(n.)పర్యాయపదము
synopsis :(n.)సారసంగ్రహము
synthesis :(n.)సంయోగము
synthetic .(a.)కృత్రిమమైన
syphylis :(n.)సవాయిరోగము
syringe :(n.)పిచికారు; చిమ్మన గొట్టము
syrus :(n.)పానకము
system :(n.)పద్ధతి; సృష్టి
systematic :(a.)పద్ధతిప్రకారమైన
systematize :(vt.)క్రమపఱచు

T

table :(n)మేజా; పట్టీ
tableland :(n)పీఠభూమి
tablet :(n)మందుబిళ్ల
taboo :(n)నిషేధము
tabular:(a)పట్టీరూపముగావ్రాయబడిన
tabulate :(vt)పట్టీరూపమునవ్రాయు
tacit :(a)దాపఱికముగానుండెడి
tack :(vt)కలుపు; అంటించు
tackle :(vt)సమాళించు
tact :(n)చాతుర్యము
tactful :(a)చాతుర్యముగల
tactics .(n)నేర్పు; ఎత్తుగడ
tadpole .(n)తోకకప్ప
tag :(v.t.)చేర్చు
tail :(n)తోక
tailor :(n)దర్జీ
tailoring :(n)కుట్టుపని
taint :(n)కళంకము
take :(vt)తీసికొను
tale :(n)కథ
talebearer .(n)చాడీలుచెప్పువాడు
talent :(n)మేధాశక్తి
talented '(a)మేధాశక్తిగల
talisman :(n)రక్ష; తాయెత్తు
talk :(n)సంభాషణ(vi)మాటలాడు
talkative :(a)అధికప్రసంగియైన
tall :(a)పొడుగైన
tallow :(n)జంతువులక్రొవ్వు
